


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 215 | మంగళవారం | 21 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05


# ఇవేమి ఎండలు రా బాబు



సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు

. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పులు కొలిమిలా మారుతున్నాయి

ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు



## ఢిల్లీకి హరీశ్‌రావు బృందం.. కాళేశ్వరం కమిషన్‌పై న్యాయపరమైన చర్చలు

- కాళేశ్వరంపై ఎల్లుండి తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది.
- పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చించనుంది.

# తమిళనాడు అభివృద్ధి ఎన్డీయేతోనే



- నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది
- భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది
- తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు.
- ఏపీ సీఎం చంద్రబాబు

**కోయంబత్తూరు:**
ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు.
"ఇప్పటికీ చిత్తూరు, తిరుపతి పరిసరాల్లో తమిళమే మాట్లాడతారు. నా వివాహం కూడా చెన్నైలోనే జరిగింది. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. - మిగతా3లో

## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్
- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయింది
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకే
- కాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపూర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

- కొరియా మధ్య వాణిజ్యం : మోదీ
- భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- "భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది
- 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం.





## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

- ఆ రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు: ఐఎండీ హెచ్చరిక
- ఏప్రిల్ 25 వరకు దేశంలో తీవ్ర వడగాల్పులు
- ఆ రాష్ట్రాల్లో మాత్రం వడగళ్ల వానలు!

# నిరుపయోగంగా ఎకో టూరిజం ప్రాజెక్టు



- అరకు పర్యాటకంలో నిర్వహణ లోపాలు
- అరకులో రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు
- నిర్వహణ లోపంతో గుబురు పొదలతో దర్శనమిస్తున్న ఉద్యానవన ప్రదేశం
- అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు
- నిర్లక్ష్యానికి గురైన ఎకో టూరిజం ప్రాజెక్టు

**అమరావతి**
ఆంధ్ర ఊటీ అరకులోయ అంటేనే పర్యాటక స్వర్గధామం. కానీ సుమారు రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఫలితంగా అరకులోయ వంటి సుందరమైన ప్రదేశాన్ని సందర్శించుకునే పర్యాటకులు ఆహ్లాదం పొందేందుకు వీలు లేకుండా పోయింది. ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేయడం వల్ల పరిస్థితి ఈ విధంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. పూల మొక్కలతో చూడ చక్కగా ఏర్పాటు చేసిన నర్సరీ నేడు పొదలతో నిండిపోవడం గమనార్హం. అరకులోయలో రిసార్ట్లు, ప్రైవేటు లాడ్జిలు, అంతేకాకుండా ప్రభుత్వ అతిథి గృహాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ డిమాండ్?ను దృష్టిలో ఉంచుకునిఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా ఆదాయం పొందాలనే ఉద్దేశంతో అరకులోయలోని అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో రూ.50 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండేళ్ల క్రితం చేపట్టగా ఇప్పుడు అవి నిర్లక్ష్యానికి గురవడం బాధాకరం. పర్యాటకులు అడవిలో ఉన్న అనుభూతి పొందాలనే ఉద్దేశంతో అటవీశాఖ అధికారులు పలు పనులను చేపట్టగా ఇప్పుడు అవి ఆహ్లాదానికి నోచుకోవడం లేదు.



## తల్లి, చెల్లి, బాబాయ్ జగన్‌కు ఎవరైనా ఒకటే

- మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ క్రిమినల్ రాజకీయాలపై ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు
- తన ధన దాహానికి, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా జగన్ తట్టుకోలేరని విమర్శ

**అమరావతి**
పాము తన గుడ్లను తానే చంపుకు తిన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ధ్వజమెత్తారు. తన ధనదాహం, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని అన్నారు. జగన్ క్రిమినల్ - మిగతా3లో



## రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

- ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సిన రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



## లారక్ ద్వీపానికి దూరంగా ఉండండి

- ఇరాన్ దాడుల వేళ భారతీయ నౌకలకు ఇండియన్ నేవీ అడ్వైజరీ
- హర్మూజ్ జలసంధిలో రెండు భారతీయ నౌకలపై ఇరాన్ కాల్పులు
- ఈ నేపథ్యంలో ఇండియన్ ట్యాంకర్లకు రక్షణగా రంగంలోకి దిగిన నేవీ



## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోంది
- కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయి
- ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

వివరాలు 2లో..

# తమిళనాడు అభివృద్ధి ఎన్డీయేతోనే

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే" అని చంద్రబాబు అన్నారు. వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సీఎం సమావేశమయ్యారు. తమిళంలో ప్రసంగం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు అంటే ద్రవిడ సంస్కృతికి మూలమని, తమిళనాడులో ఆచారాలు, అలవాట్లు ఎప్పటికీ ప్రత్యేకమని అన్నారు. తమిళం అంటేనే అత్యంత ప్రాచీన భాషల్లో ఒకటని సీఎం చంద్రబాబు అన్నారు.

సతీమణి భువనేశ్వరితో కలిసి నివాసంలో కేక్ కట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరితో కలిసి నివాసంలో కేక్ కట్ చేశారు. జీవితంలో మరో ఏడాది పూర్తవుతున్న సందర్భంలో నా ప్రయాణం గుర్తుచేసుకుంటున్నానని సీఎం వ్యాఖ్యానించారు. ఎప్పటికీ అండగా నిలిచే జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం గుర్తుచేసుకున్నానని, ఆమె సహకారం, ఆప్యాయత వల్లే ఈ జీవితం మరింత అర్థవంతంగా మారుతోందని సీఎం అన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 76 కేజీల కేక్ కట్ చేశారు. వేడుకల్లో పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య, టీడీ జనార్దన్, మన్నవ మోహనకృష్ణ, బ్రహ్మం చౌదరి, పీతల సుజాత, గోనుగుంట్ల కోటేశ్వరరావు సహా పలువురు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ విషెస్?

సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కంప్యూటర్ నుంచి క్వాంటమ్ వ్యాలీ వరకు, హైటెక్ సిటీ నుంచి వరల్డ్ క్లాస్ క్యాపిటల్ అమరావతి వరకు మట్టిని మణిగా మార్చిన మహా నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. విజన్‌కు ప్రతిరూపంగా నిలిచే దార్శనికుడు.. సీఎం చంద్రబాబుకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మీ నాయకత్వంలో ఏపీ మరింత పురోగతి సాధించాలి: నందమూరి బాలకృష్ణ

చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలుపుతూ నందమూరి బాలకృష్ణ ట్వీట్? చేశారు. దూరదృష్టి, అభివృద్ధి పట్ల అంకితభావం ఇవే మీ నాయకత్వానికి ప్రతీక అని కీర్తించారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నిరంతర కృషి ప్రతీ ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు విజన్ దేశానికే ఆదర్శం అని బాలకృష్ణ అన్నారు. 'మీ నాయకత్వంలో ఏపీ మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నా, మీకు ఆయురారోగ్యాలు కలగాలని దేవుణ్ని మనసారా ప్రార్థిస్తున్నా' అంటూ నందమూరి బాలకృష్ణ ట్వీట్?లో రాసుకొచ్చారు.

'హ్యాపీ బర్త్ డే సీఎం సార్' - అన్న క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానుల నినాదాలు

పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు విజయవాడ పటమట అన్న క్యాంటీన్‌కు వచ్చారు. అన్న క్యాంటీన్‌లో పేదలకు చంద్రబాబు దంపతులు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. 'హ్యాపీ బర్త్ డే సీఎం సార్' అంటూ క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిని సీఎం ఆత్మీయంగా పలకరించి అభివాదం చేశారు.

# ఇవేమి ఎండలు రా బాబు

**విజయవాడ :** వేసవి ఎండలు మండిపోతున్నాయి. సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పులు కొలిమిలా మారుతున్నాయి. ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పగటిపూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ పరిస్థితులు అధిగమించి ప్రజలు సాధారణ జీవనం సాగించడానికి ఏపీ ప్రభుత్వం స్మార్ట్ ఆలోచన చేసింది. ఈ వేసవి ఆరంభం నుంచి రాష్ట్రంలో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లతో వాతావరణాన్ని చల్లబరిచే ప్రయోగం చేస్తున్నాయి. గత నెల రోజులుగా విజయవాడ, విశాఖపట్నంలో ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు దర్శనమిస్తున్నాయి. వీటి ద్వారా నగరాల్లోని బహిరంగ ప్రదేశాలు, బస్టాండ్లు మరియు రద్దీగా ఉండే వీధుల్లో ఉష్ణోగ్రతను తగ్గించడానికి ఈ యంత్రాలను వాడుతున్నారు. ఇవి నీటిని చాలా సూక్ష్మమైన తుంపర్ల రూపంలో గాలిలోకి విడుదల చేస్తాయి. ఈ తుంపర్లు గాలిలోని వేడిని గ్రహించి ఆవిరైపోవడం ద్వారా చుట్టుపక్కల వాతావరణాన్ని తక్షణమే చల్లబరుస్తాయి. దీనివల్ల బాటసారులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎండ వేడి మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు తగ్గుతోందని ప్రభుత్వం చెబుతోంది.మహిమ అద్భుతం ప్రభుత్వం వినూత్నంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ టెక్నాలజీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రధానంగా 'ఆంధ్రా ఓవెన్'గా చెప్పే విజయవాడలో బాటసారులు కొత్త అనుభూతిని పొందుతున్నారని అంటున్నారు. విజయవాడలో వేసవి ఉష్ణోగ్రతలు సుమారు 44 డిగ్రీల సెల్సియస్ గా ఉంటాయి. కొన్నిసార్లు ఇవి మరో నాలుగు లేదా ఐదు డిగ్రీలు పెరుగుతుంటాయని నివేదికలు చెబుతున్నాయి. మే నెలలో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో విజయవాడలో ఎండ తీవ్రత తగ్గించడానికి ప్రభుత్వం మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెబుతున్నారు. మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు వెదజల్లే నీళ్లు రోడ్ల చుట్టుపక్కల వాతావరణాన్ని చల్లబరుస్తున్నాయి. వీటివల్ల రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలు కూడా ఎండిపోకుండా పచ్చదనం పెరుగుతుందని అంటున్నారు. మరోవైపు ఈ ప్రక్రియ వల్ల కాలుష్యం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖపట్నంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానం సత్ఫలితాలను ఇస్తే భవిష్యత్తులో తిరుపతి, రాజమండ్రి వంటి నగరాల్లోనూ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని చెబుతున్నారు. ఇక సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉష్ణోగ్రతలను నిలువరించేందుకు కేంద్రీకృత వ్యవస్థ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.



మరో 2 రోజులు ఇంతేనా

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఇవి రాబోయే రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడిమి ఉంటుందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.ఏపీఎస్‌డీఎంఏ ప్రకారం.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు నుండి మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తోంది. దీని ఫలితంగా మన్యం, అల్లూరి, పోలవరం, ఏలూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 244 మండలాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కూడా కురిశాయి. ఆదివారం పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లోని 27 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు ఉండే అవకాశం ఉంది.విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 25 మండలాల్లో కూడా వేడిగాలులు వీచే అవకాశం ఉంది. నమోదైన ఇతర గరిష్ట ఉష్ణోగ్రతలలో కర్నూలు జిల్లాలోని గూడూరులో 44.3 డిగ్రీలు, అనంతపురంలోని తేరన్నపల్లిలో 44.1 డిగ్రీలు, తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో 43.5 డిగ్రీలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 25 వరకు వడగాలులతో కూడిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలోని అక్కడక్కడా ఉరుములతో కూడిన మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమలోని అక్కడక్కడా వడగాలులు కొనసాగే అవకాశం ఉండగా, కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాంలోని అక్కడక్కడా వేడి, తేమతో కూడిన వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ఈ వాతావరణ పరిస్థితులు ఏప్రిల్ 25 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ బులెటిన్ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి కొనసాగగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# మరో రెండు కొత్త రైల్వే లైన్లు

**విశాఖపట్టణం :** ఏపీకి కేంద్రం మరో తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో కొత్త మరో రెండు రైల్వే లైన్లు ఏర్పాటు చేయనుంది. రాజమండ్రి - విశాఖపట్నం మార్గంలో నిడదవోలు - దువ్వాడ మధ్య రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.9889 కోట్లతో 198 కోట్ల మేరకు రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో అనుసంధానం పెరగటంతో పాటుగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఏపీకి కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాజమండ్రి-విశాఖపట్నం మధ్యన రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజమండ్రి - విశాఖపట్నం మధ్య రూ.9,889 కోట్లతో 198 కిలోమీటర్ల మేరకు మరో రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ శనివారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిడదవోలు-దువ్వాడ రైల్వే స్టేషన్లను కలుపుతూ రైల్వే లైన్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల మీదుగా ఈ రైల్వే ప్రాజెక్టు రానుంది.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో పలు పోర్టులకు కూడా అనుసంధానం పెరగనుంది. కాకినాడ, మచిలీపట్నం, గంగవరం, విశాఖపట్నం పోర్టులకు అనుసంధానం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. చెన్నై- హౌడా సెక్షన్‌లో ఈ రైల్వే ప్రాజెక్టు



చేపడుతున్నారు. రద్దీ కారణంగా ఈ మార్గంలో ఆలస్యం జరుగుతోందని భావించిన కేంద్ర ప్రభుత్వం.. రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నది మీద మూడు బైపాస్‌లు, 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి, 2.67కి.మీ వయాడక్ట్ నిర్మించనున్నారు.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ.. రాజమండ్రి (నిడదవోలు) ? విశాఖపట్నం (దువ్వాడ) మూడు, నాలుగో లైన్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అంటూ ట్వీట్ చేశారు.గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల రైలు వంతెనతో కూడిన ఈ ప్రాజెక్టు ద్వారా.. రద్దీని గణనీయంగా తగ్గుతుందని, ప్రయాణ సమయాన్ని మెరుగుపరుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో అనుసంధానాన్ని మెరుగుపడుతుందని, ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. సరుకు రవాణాను పెంచటంతో పాటుగా పారిశ్రామిక వృద్ధికి, ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి తోడ్పడుతుందని.. అన్నవరం, అంతర్వేది , ద్రాక్షారామం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా మరో ముందడుగుగా అభివర్ణిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తల్లి, చెల్లి, బాబాయ్ జగన్‌కు ఎవరైనా ఒకటే

-మొదటిపేజీ తరువాయి

రాజకీయాలని వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని సూచించారు.

పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. అలానే తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంపేస్తాం, నరికేస్తాం అని అంటున్నారని అటువంటి హింసాత్మక ధోరణి కలిగిన వాళ్లు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే జగన్ మాత్రం అధికారంలోకి వస్తే వాటిని రాష్ట్రం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం వారి స్వార్థాన్ని తెలుపుతోందని మండిపడ్డారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్సీపీకి చోటు లేకుండా చేయాలని మంత్రి నిమ్మల కోరారు. అదే విధంగా నిత్యానందరెడ్డి, దస్తగిరి హత్యలతో వైఎస్సార్సీపీ వైఖరి ఏమిటో తెలుస్తోందని మండిపడ్డారు. తాడేపల్లితో ఉన్న అనుబంధం వల్లే కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేశారని ఇంక వైఎస్సార్సీపీ నేతలు డబ్బు కోసం దారుణంగా హత్యలు చేశారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిరుపయోగంగా ఎకో టూరిజం ప్రాజెక్టు

-మొదటిపేజీ తరువాయి

పర్యాటకులు అడవిలో ఉన్న అనుభూతి పొందాలనే ఉద్దేశంతో అటవీశాఖ అధికారులు పలు పనులను చేపట్టగా ఇప్పుడు అవి ఆహ్లాదానికి నోచుకోవడం లేదు.

వినియోగంలో లేని సౌకర్యాలు

ఇందులో భాగంగానే పర్యాటకులు కొత్త అనుభూతి పొందాలని ఉద్దేశంతో ఫోటోలు తీసుకునేందుకు వీలుగా చిన్నారుల పార్క్, ఉద్యానవనంతో పాటుగా మార్నింగ్ వాక్?కు వీలుగా ట్రాక్ తదితరాలను సైతం ఏర్పాటు చేశారు. అయితే ఆ ప్రాంతంలో ఇప్పుడు అడ్డదిడ్డంగా పనికిరాని మొక్కలతో నిండిపోయింది. వీటితో పాటుగా పర్యాటకులు విడిది చేసేందుకు వీలుగా టెంట్లను సైతం ఏర్పాటు చేశారు. అదే విధంగా యువత విడిది చేయాలనే ఉద్దేశంతో తక్కువ ధరకే డార్మెటరీని ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అవి వినియోగంలో లేవు. టెంట్?ల వద్ద పర్యాటకుల కోసం రాత్రివేళ విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఇతర రకాలైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

**చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

ప్రజలు కానీ ప్రస్తుతం నిర్వహణ లేకపోవడంతో తుప్పలు, పొదల మధ్య ఎకో టూరిజం ప్రాజెక్టు పడి ఉంది. నిర్వహణ చేపట్టాల్సిన అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఎకో టూరిజం ప్రాజెక్టు పర్యాటకులకు ప్రతికూలంగా మారింది. పర్యాటకులు కోసం సీఎస్?ఆర్ నిధుల కింద ఏర్పాటు చేసినటువంటి రక్షిత తాగునీటి పథకం సైతం నిరుపయోగంగా తయారైంది. ఎకో టూరిజం ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించే విధంగా అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

**మరికొన్ని విశేషాలు**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం అరకు అభివృద్ధికి వరాలు ప్రకటించింది. అరకులో ప్రపంచ స్థాయి ట్రెక్కింగ్, హైకింగ్ సౌకర్యాలను కల్పించనున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దీన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సాహస పర్యాటకానికి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర నిర్ణయం కార్యరూపం దాలిస్తే అరకుకు కూడా పర్యాటకులు వరుస కట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రపంచం నలుమూలల నుంచి ట్రెక్కింగ్ ప్రియులు ఇక్కడికు వస్తారు. దీంతో స్థానికులకు కొత్త ఉద్యోగాలు దక్కడంతో పాటు ఇక్కడ వ్యాపార రంగం విస్తరించే సూచనలు ఉన్నాయి. తద్వారా అరకు ప్రాంత అభివృద్ధికి కొత్త బాటలు పడతాయి. దాంతో అరకలోయ తాత్కాలికంగా ఉన్న సమస్యలను అధిగమించి పర్యాటకంగా పుంజుకుంటుందని ఆశిద్దాం.

## అరటికి ఏమైంది

**రాజమండ్రి :** పశ్చిమ ఆసియాలో ఎగుమతులపై నెలకొన్న ఉద్రిక్తతలు, మధ్యవర్తుల జోక్యం, ఏకకాలంలో పంట కోత, అస్తవ్యస్త వాతావరణ పరిస్థితులు వంటి ప్రపంచ, స్థానిక కారణాలతో అరటి రైతులు నష్టపోతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో టన్నుకు రూ. 18,000 నుంచి రూ. 27,000 మధ్య ధరలు పలికినప్పటికీ.. ఎగుమతి డిమాండ్ తగ్గడంతో మార్చి నుంచి ధరలు తీవ్రంగా పడిపోయాయి.ఒక దశలో, ధరలు టన్నుకు రూ. 6,000-రూ. 9,000 కు పడిపోయాయి. తర్వాత ధరలు సుమారు రూ. 10,000 - రూ. 11,000 వరకు స్వల్పంగా కోలుకున్నప్పటికీ రైతులకు పెద్దగా ప్రయోజనం లేకుండా పోతోంది. అరటి సాగులో పులివెందుల ప్రాంతం ఎక్కువ వాటాను కలిగి ఉంది. దాదాపు 25,000 ఎకరాలలో విస్తరించి ఉంది. ఇతర ప్రాంతాలలో 8 నుండి 10 రోజులతో పోలిస్తే.. ఈ ప్రాంతపు అరటిపండ్లు వాటి నాణ్యతకు పెట్టింది పేరు. 12 నుండి 14 రోజుల పాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.ఇక్కడ నుంచి సగటున ప్రతిరోజూ 1,000 టన్నులకు పైగా అరటిపండ్లు ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్ వంటి నగరాలకు, అలాగే హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు రవాణా అవుతున్నాయి. అరబ్ దేశాలకు కూడా ఎగుమతులు జరుగుతాయి. ప్రతిరోజూ 10 నుండి 16 ట్రక్కుల లోడ్లు వెళ్తాయి. ప్రతి ట్రక్కు 20 నుండి 25 టన్నుల సరుకును తీసుకువెళుతుంది. ఇది ముంబై ఓడరేవులకు చేరడానికి ముందు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ మీదుగా వెళుతుంది.ఉత్పత్తి బాగా ఉన్నా.. అధిక రవాణా ఖర్చులు లాభాలను తగ్గిస్తున్నాయి. రైతులు 20 టన్నుల రవాణాకు రూ. 80,000 నుండి రూ. 1.1 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. అంటే కిలోకు రూ. 6-8 చొప్పున ఖర్చవుతోంది. దీనితో పోలిస్తే, మహారాష్ట్ర రైతులకు కిలోకు కేవలం రూ. 2-3 మాత్రమే ఖర్చవుతోంది. మహారాష్ట్ర నుండి ముందుగానే అరటి రావడం కడప ఉత్పత్తులకు డిమాండ్‌ను మరింత బలహీనపరిచింది.కొనుగోలుదారులు లేకపోవడం వల్ల పెద్ద మొత్తంలో పంట అమ్ముడుపోకుండా పొలాల్లోనే కుళ్లిపోతోందని రైతులు అంటున్నారు. ఎకరానికి సాగు ఖర్చులు రూ. 1.5 లక్షలకు చేరుకుంటుండగా, 15-20 టన్నుల దిగుబడిని ఆశిస్తున్న తరుణంలో ప్రస్తుత ధరలతో నష్టాలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు.ఎగుమతులకు అంతరాయం కలగడం, మహారాష్ట్రలో ఉత్పత్తి పెరగడం అనే రెండు కారణాల వల్ల ధరలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. డిమాండ్ పెరగడంతో ధరలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, రైతులు మాత్రం ఇంకా అనుమానంగానే ఉన్నారు. ధరలను తగ్గించడానికి మధ్యవర్తులు అంతర్జాతీయ అంశాలను సాకుగా చూపుతున్నట్టుగా చెబుతున్నారు.

## తిరువూరు, సత్యవేడు...

**రిజర్వుడు నియోజకవర్గాల్లో అంత....**

**తిరుపతి :** తెలుగుదేశం పార్టీ షెడ్యూల్ కులాల నియోజకవర్గాల నేతల్లో అసంతృప్తి నెలకొంది. అనేక నియోజకవర్గాల్లో నేతలు టీడీపీలో తాము లాభం పొందలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. తిరువూరుతో పాటు తాజాగా సత్యవేడు నియోజకవర్గం నేతలు కూడా బాహాటంగా బయటపడటం ఒకింత పార్టీకి ఇబ్బందికరంగా మారింది. నేతలను కట్టడి చేయాల్సిన నాయకత్వం అక్కడ మరొకరిని ఇన్ ఛార్జిగా పెట్టి ప్రోత్సహిస్తుండటం, వారే నియోజకవర్గంపై పెత్తనం చేస్తుండటంతో నేతలు తిరగబడుతున్నారు.తిరువూరు నియోజకవర్గంలో ఏదైతే జరిగిందో సత్యవేడులోనూ అదే జరిగింది. తిరువూరులో కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అక్కడ పెత్తనమంతా ఎంపీ కేశినేని చిన్నిదంటూ ఆయనే నేరుగా ఆరోపణలు చేశారు. మద్యం, ఇసుక వంటి దందాలను సాగిస్తున్నారని అన్నారు. తాను టిక్కెట్ కోసం యాభై కోట్లు ఇచ్చానని కొలికిపూడి గతంలో ఆరోపించారు. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో ఆదిమూలం కుమారుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమకు వంద కోట్లు ఇస్తే నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని ప్రకటించారు.నిజంగా మొన్నటి ఎన్నికల్లో వంద కోట్ల రూపాయలు ఆదిమూలం ఖర్చు చేశారా? ఎన్నికల కోసమే ఖర్చు పెట్టారా? మరెవరికైనా నిధులు ఇచ్చారా? అని సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుంది. ఒక్క సత్యవేడు నియోజవర్గం ఆదిమూలం వంద కోట్లు ఖర్చు పెట్టారంటే మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# నవ్యాంధ్ర శిల్పి, అలుపెరుగని ప్రజాసేవకుడు చంద్రబాబు నాయుడు

**- హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారెడ్డి భరత్ రెడ్డి**





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

పులివెందుల మార్కెట్ యార్డ్ వేదికగా నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఆయన అపారమైన అనుభవం, దార్శనికత వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు

**- దార్శనికుడు సీఎం చంద్రబాబు నాయుడు**

**- అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా రంజక పాలన**





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పులివెందుల నియోజవర్గంలో సంబరాలు భూమిరెడ్డి ఉమాదేవి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో పులువెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ ఇంటి నందు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి కార్యకర్తల తో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం సువర్ణాంధ్ర ప్రదేశ్ గా అవతరించనుందని పేర్కొన్నారు. విజన్ ఉన్న నాయకుడిగా తన ఆలోచనలు సంకల్పాన్ని సజీవంగా మార్చే మహాశక్తి చంద్రబాబు అని అభివర్ణించారు. విజన్ -2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా తీసుకొస్తూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘన చరిత్ర కూటమి ప్రభుత్వానికి అన్నారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేయాలని లక్ష్యంతోముందుకెళుతున్నామన్నారు. అలాగే ప్రజా నాయకుడు, అన్న ఎన్టీఆర్ ఆశయాలు అందిపుచ్చుకొని కూటమి పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక పరికరాల పనితీరుపై అవగాహన

**- విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పై అప్రమత్తత అవసరం**





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

అగ్నిమాపక పరికరాల పనితీరు, వాటి ఉపయోగాలు మరియు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన, ప్రాణాలను మరియు ఆస్తిని రక్షించడంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని అగ్నిమాపక కేంద్ర అధికారి సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక శాఖలో ఉపయోగించే పరికరాలు బయట ఉంచి కేంద్రం కు వచ్చినటువంటి గాంధీనగర్ వీధిలో ఉన్నటువంటి ఎంపీపీ స్కూల్ విద్యార్థులు మరియు,నివేదిత స్కూల్ విద్యార్థులు డ్వాక్రా మహిళలకు మరియు స్కూలు విద్యార్థులకు వాటి పనితీరును గురించి వివరించడమైనది. అలాగే వివిధ రకాల అగ్ని ప్రమాదాల గురించి అవి జరగడానికి కారణాలను వివరించి వాటిని ఎలా ఆర్పి వేయాలో వివరించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ విద్యార్థులు మరియు హెడ్మాస్టర్ ఎం శంకర్ నాయక్ పాల్గొన్నారు. నివేదిత స్కూల్ విద్యార్థులు, అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు 82% ఉత్తీర్ణత

**- ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థుల ప్రభంజనం**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

పులివెందులలోని వైయస్ వెంకట్ రెడ్డి, మెమోరియల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ అత్యుత్తమ ఫలితాలలో ఫస్టియర్ లో జిల్లాలో 82% అలాగేజిల్లాలో థర్డ్ ప్లేస్ 83%సత్తా చాటుకోవడం జరిగిందని కళాశాలప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాల ప్రాంగణంలో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను అభినందిస్తూ ముందు ముందు ఉన్నత చదువులు చదువులు చదివి అటు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2025-26 సంవత్సరానికి సంబంధించి కళాశాల నుండి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 199 మంది ఉత్తీర్ణులై 82% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది గత సంవత్సరాలతో పోల్చితే మంచి ఉత్తమ ఫలితాలు నమోదు అయ్యాయన్నారు.ప్రతిభ కనపరచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. అలాగే ఈ విధంగా జిల్లాలోనే అత్యధిక ఫలితాలను సాధించిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఎస్. అనిత, వై. నాగేంద్ర మ్మ, వై. రామచంద్రారెడ్డి, ఎమ్. బాలదస్తగిరి, టి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ - ప్రతి సామాన్యుడికి కొండంత భరోసా.

**- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి,నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాను.ప్రజల సమస్యలను శ్రద్ధగా విని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తామని తెలుపుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని, నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ ఇంటి తలుపు తట్టవచ్చునని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీఐకి స్పందించని ఎంపీడీవో కార్యాలయం

**- గడువు ముగిసినా సమాచారం లేదు**

**- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**- హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్**




వేముల కదిలించే వార్త ఏప్రిల్ 20 :

సమాచారం హక్కు చట్టం కింద సమర్పించిన దరఖాస్తుకు స్పందన లేకపోవడంతో వేములలో ఎంపీడీవో కార్యాలయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫిబ్రవరి 21న స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వివిధ అంశాలపై సమాచారం కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు సమర్పించినప్పటికీ, చట్టబద్ధ గడువు దాటినా సమాచారం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి.హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలకు సమాచారం ఇవ్వడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. గడువు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం సరైంది కాదన్నారు.సమాచారం ఇవ్వడంలో పారదర్శకత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు..? ఏమి దాచిపెడుతున్నారు..? అంటూ అధికారులను ప్రశ్నించారు.ఇకనైనా వెంటనే పూర్తి వివరాలు వెల్లడించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలుగుజాతి ఖ్యాతి-, అమరావతి రూపశిల్పి చంద్రబాబు

**- ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ధీశాలి, అమరావతి రూపశిల్పి అయిన చంద్రబాబు నాయుడు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, తెలుగుదేశం కుటుంబానికి ఒక గొప్ప భరోసా అని పేర్కొన్నారు. కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకుంటూ, కష్టం వచ్చిన వేళ కొండంత అండగా నిలిచే మహానాయకుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో మహిళలు ధాన్యాల సేకరణ



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 20

సింహాద్రిపురం లోసోమవారం మహిళలలు బాలికలు 12 దాన్యల పతి గొలుసు అంటూ వీధి వీధి తిరుగుతూ ధాన్యాలను సేకరించారు. వచ్చే నెల మే 1 నమొలకల పౌర్ణమి సంపద గౌరీ వైశాఖ పౌర్ణమి కూర్మ జయంతిబుద్ధజయంతి పేరిట సమూహికంగా మహిళలు భక్తి శ్రద్ధలమధ్యవేడుకలను నిర్వ హిస్తారు.మొలకల పౌర్ణమి కి 12 రోజులముందు ఆలయాల ఆవరణ ఇండ్ల పరిసరాల ల లో 70.80కుంపట్లలో సేకరించిన 12 రకాల ధాన్యాలను మొలక పెడుతారు.వీటిలో ఏ ధాన్యం ఏపుగా పుష్టిగాపెరగ నున్నదో వాటిని ఖరీపు లో రైతులు ఆ పంటను సాగు చేయడం అనావాయితీగా వస్తుంది ఈ రోజు సాయంకాలం,కుమ్మరి వారివద్ద నుంచి కుంపట్లుతెచ్చి పసుపు కుంక మాతో పూజచేస్తారు. మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వ హించిమొలక లను పెడుతారు .ఇలా 12 రోజులపాటు ఆయా ప్రాంతాల లో మొలకల వద్ద గౌరమ్మ మరియు అమ్మవారి పాటలను కీర్తిస్తారు మొలకల పూర్ణిమ నకుంపట్లు ను బ్యాండు మేలాలతపేట్ల నడుమ ఊరేగింపుగా వెళ్ళి ఆలయాల వద్ద కాయ కర్పూరం సమర్పించి అక్కడపెడుతారు. ఇలాసింహాద్రిపురంగురజాల బిదినం చర్ల చార్లోపల్లితదితర గ్రామాల లో పూర్వీకల నుంచి సంప్రదాయ బద్ధంగా ఈ వేడుకలను నిర్వ హించడంఅనవాయితీగావస్తోంది.మొలకలపౌర్ణమిమే 1 శుక్రవారం జరగ నున్నదనితెలిపారు.

# పేదలకు కడుపు నింపే పథకం అన్న క్యాంటీన్

**- టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి**



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని కేవలం ?5లకే అందించే లక్ష్యంతో అన్న క్యాంటీన్లను టిడిపి ప్రభుత్వం పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొంటూ, చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రివ నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా పులివెందులలోని అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకు ను టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి కేక్ కటింగ్ చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లో ఉచిత భోజనం అందించడం జరుగుతుంది. అందులో భాగంగా అన్నా క్యాంటీన్లోకి వెళ్లి పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో 30 వ వార్డు మాజీ కౌన్సలర్ షాహిద ,హజ్ కమిటీ డైరెక్టర్ మహబుబ్ బాషా నల్ల గారి భాస్కర్ రెడ్డి, వేముల మండల టిడిపి నాయకులు పులివెందుల టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు

**- ముందుచూపుతోనే రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ విప్లవం**

**- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20

నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పులివెందుల అన్నా క్యాంటీన్ వద్ద మా కార్యకర్తలు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రబాబు విజన్ వల్లే ఈరోజు రాయలసీమ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారింది,చక్రాయపేటలో. 500 ఏం డబ్ల్యు సోలార్, లింగాలలో విండ్ పవర్, గండికోట వద్ద 2000, ఏం డబ్ల్యు హైడ్రో పవర్ ప్రాజెక్టులే దీనికి సాక్ష్యం అని,హంద్రీ–నీవా ప్రాజెక్టు ద్వారా కుప్పం వరకు కృష్ణమ్మను తీసుకెళ్తూ, మన ఎర్రబల్లి చెరువును జలకళతో నింపిన ఘనత ముమ్మాటికీ చంద్రబాబు దే.కేవలం ప్రాజెక్టులే కాదు.. మీ వీధిలో డ్రైనేజీ, లైట్లు, రోడ్డు గుంతల వంటి ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.?ప్రజల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నాం ఒక్క ఫోన్ కాల్ చేస్తే 24 గంటల్లోపు మా బృందం మీ చెంతకు వచ్చి సమస్యను తీరుస్తుంది. సొంత చెల్లెమ్మే "గొడ్డలి పోటు" గురించి, "వినాశనం" గురించి మాట్లాడుతుంటే జగన్ రెడ్డి, అవినాష్ రెడ్డిలకు ఇంకా సిగ్గు రాకపోవడం దారుణం. పులివెందుల మున్సిపాలిటీలో పనులు చేయకుండానే కమిషన్లు




నొక్కుతున్న అవినీతి తిమింగలాల గుట్టును త్వరలోనే రట్టు చేస్తాం.?అభివృద్ధి చేసే నాయకుడిని, అవినీతి చేసే పాలకులను పులివెందుల ప్రజలు గమనించాలని, వాస్తవాలను గ్రహించాలని కోరుతున్నామని తెలిపారు ఈ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగా భాస్కర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, లింగాల మండలం టిడిపి నాయకులు పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, చంద్రబాబు

**- హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. బీటెక్ రవి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్న క్యాంటీన్ వద్ద నేడు పండుగ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించు కుని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి చంద్రబాబు కి



జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్న క్యాంటీన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీటెక్ రవి స్వయంగా పాల్గొని, అక్కడికి వచ్చిన సామాన్యులకు, పేదలకు అన్నదానం వడ్డించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు ఎందరికో ఆసరాగా నిలుస్తున్నాయని, ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఈ ఓ ను కలిసిన జనసేన నాయకులు.

**- పారిశుద్ధ్యం పై వివరణ అడిగిన జన సైనికులు.**

**- వేంపల్లె పంచాయతీ వైపు చూడని స్పెషల్ ఆఫీసర్లు.**

**- అధ్వానంగా పారిశుద్ధ్యం,**

**- లబోదిబో అంటున్న పంచాయతీ అధికారి.**

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20 పులివెందుల జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్. హరీష్ అధ్యక్షతన స్థానిక పట్టణంలోని పంచాయతీ అధికారి ఎమిరెడ్డి. నాగభూషణ్ రెడ్డిని సోమవారం మండల జనసేన నాయకులు కలవడం జరిగింది. పంచాయతీలోని పారిశుద్ధ పనులు, పనిచేసే సిబ్బంది జీతాల అలసత్వాలకు గల కారణాలు అడగడం జరిగింది. తదనంతరం పంచాయతీ అధికారి మాట్లాడుతూ పంచాయతి ఆఫీస్ లో పనిచేసే సిబ్బందికి దాదాపు ఆరు నెలల నుంచి జీతాలు అందడం లేదు. అందువలన ఎక్కడపనులు అక్కడే ఆగిపోయాయి. నాకు చెక్ పవర్ లేనందువలన నేను ఏమి చేయలేకపోతున్నాను. దాదాపు 6,80,000 నా సొంత డబ్బు పంచాయతీకి పెట్టడం జరిగింది. నా డబ్బే నాకు తిరిగి రాలేదు. ఇంక నేను ఏమి చేయగలను అని వాపోయారు.స్పెషల్ అధికారులు కానీ, ఎంపీడీవో మేడం కానీ చెక్ పవర్ గురించి ఎవరు సరైన సమాధానం చెప్పడం లేదు. చెక్ పవర్ లేనిదే నేను ఏమి చేయలేనని పంచాయతీ ఈ ఓ



వివరణ ఇవ్వడం జరిగింది. దీనికి జనసేన నాయకులు మాట్లాడుతూ పంచాయతీ పారిశుద్ధ పనులు ఇలాగే ఉంటే మేము కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఘాటుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు గోసల ఆంజనేయులు, సుధీర్ రెడ్డి, దేవ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమం.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20

అగ్నిమాపక వారోత్సవాలు చివరి రోజున అగ్నిమాపాక కేంద్రధికారి బి. శివరామి రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉషా కిరణ్ స్కూల్ అధినేత బి.ఎస్ రమణారెడ్డి, ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుగుణమ్మ రావడం జరిగింది అన్నారు. చివరి రోజుల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాలు చివరి రోజు ల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రం నందు చుట్టుపక్కల ఉన్న ప్రజలు , మరియు గురుకుల పాఠశాల విద్యార్థులను పిలిపించి కరపత్రాలు పంచి అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా ఒక వారం రోజులు జరిగిన కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ అగ్ని మాపక పరికరాలను అగ్ని ప్రమాదాలపై ఏ విధంగా ఉపయోగిస్తారో వారికి వివరించడం జరిగింది. అగ్నిమాపక పరికరాలు పనితీరు మరియు వాటి ఉపయోగం ప్రజలు తెలియజేయడం జరిగింది . వేసవి కాలం నందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమం నందు, ప్రజలు, విద్యార్థులు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది హరిబాబు, సురేంద్ర రెడ్డి, మహమ్మద్ రఫీ,




నవీన్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఏవైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే ఫైర్ టోల్ ఫ్రీ నెంబర్ 101 కు లేదా 9441768101,8977728628కు సంప్రదించాలని సూచించారు.

# వేంపల్లె ఆసుపత్రి కమిటీ సభ్యుడుగా మల్లంగి పాపిరెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20

వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కమిటి సభ్యుడిగా మల్లంగి పాపిరెడ్డిని కూటమి ప్రభుత్వం నియమించింది. వేంపల్లె మండలం అయ్యవారిపల్లెకు చెందిన మల్లంగి పాపిరెడ్డి 1992 నుంచి ఇప్పటి వరకు టీడీపీ పార్టీ కోసం కార్యకర్తగా ఉండి పని చేస్తున్నాడు. అయ్యవారిపల్లెలో గ్రామం మొత్తం వైసీపీ పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికి వారికి లొంగి పోకుండా నిజాయితీతో మల్లంగి పాపిరెడ్డి మాత్రం టిడిపి పార్టీని నమ్ముకొని పని చేయడం జరిగింది. ప్రతి ఎన్నికల్లో ఒక్కడే టిడిపి పార్టీ వైపు ఏజెంట్ గా నిలబడి పోరాటం చేశారు. గత ఎన్నికల్లో కూడ టిడిపి వైపు ఏజెంట్ గా నిలబడి ఎన్నికలు సజావుగా జరిపించాడు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసిన పాపిరెడ్డిని గుర్తించి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా నియమించడం జరిగింది. టిడిపి ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమని ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు పాపిరెడ్డి తెలిపారు. . ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా పాపిరెడ్డి ఎన్నిక కావడం పట్ల సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ఘనంగా శాలువతో సత్కరించారు. అలాగే టిడిపి నేతలు కూడ పాపిరెడ్డిని సత్కరించారు.

# పులివెందులలో సబ్ కోర్టు ఏర్పాటుపై లాయర్ల వినతి,

**- సానుకూలంగా స్పందించిన - బీటెక్ రవి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20



పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ లీగల్ సెల్ నాయకులు గజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పులివెందుల ప్రాంత ప్రజల న్యాయపరమైన అవసరాల కోసం సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని వారు కోరారు. లాయర్ అసోసియేషన్ వారి వినతికి సానుకూలంగా స్పందించడం జరిగింది, సబ్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

# చంద్రబాబు దూరదృష్టి, కృషి, నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి శిల్పి, నవ్యాంధ్ర రూపకర్త మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా వేముల మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అందించిన పరిపాలనా సంస్కరణలు, పారదర్శక పాలనకు తీసుకున్న చొరవలు, ఐటి రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిన విజన్‌ను వివరించారు. ఈ–గవర్నెన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి వినూత్న వ్యవస్థలతో పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.రైతులకు ఆధునిక సాంకేతికత, నీటి పారుదల ప్రాజెక్టులు, మహిళల స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి పునాది అయ్యాయని వివరించారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కృషి, నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా దూసుకెళ్లిందని పేర్కొంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## నిడదవోలు- విశాఖ( దువ్వాడ) రైల్వే ప్రాజెక్టు మంజూరు సరే.

**- కడప- రాయచోటి -మదనపల్లి- బెంగళూరు రైల్వే లైన్ మాటేమిటి?**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20 నిడదవోలు–విశాఖపట్నం (దువ్వాడ) మధ్య 198 కిలోమీటర్లు పొడవుతో 9889 కోట్ల రూపాయల ఖర్చుతో మూడవ, నాలుగవ రైల్వే లైన్లు వేయాలని, 2030–31 కల్లా పూర్తి చేయాలని ఇటీవల కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. కానీ అదే సమయంలో కడప–పెండ్లి మర్రి, రాయచోటి, మదనపల్లి,బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం మాటేమిటని తులసిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 2008– 2009 రైల్వే బడ్జెట్ లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 50%,రాష్ట్రప్రభుత్వం 50% నిధులు భరించే షరతుతో 255.40 కిలోమీటర్ల పొడవుతో 3038 కోట్ల రూపాయల అంచనా తో కడప– పెండ్లిమర్రి–రాయచోటి– మదనపల్లి –బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును మంజూరు చేసింది 2010 సెప్టెంబర్ లో ఆనాటి రైల్వే మంత్రి మునియప్ప గారు శంకుస్థాపన కూడా చేశారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల పొడవు మేరకు 351 కోట్ల రూపాయల ఖర్చుతో రైల్వే లైన్ నిర్మించడమైంది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 132. 39 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్నా పనులు పునః ప్రారంభం కాలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి పార్టీలే అధికారంలో ఉన్నాయి. నిజంగా డబుల్ ఇంజన్ రాష్ట్రానికి మేలు చేసేది అయితే రాష్ట్ర ప్రభుత్వము తన వాటా నిధులు విడుదల చేసి గాని,లేదా కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం నిధులు భరించి విధంగా గానీ ఏర్పాటు చేసి వెంటనే కడప –రాయచోటి – బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే పనులు పునః ప్రారంభించాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## షకీనాబీకి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20

వేంపల్లె మండలం పాములూరు గ్రామానికి చెందిన మహబూభాషా మాతృమూర్తి షకీనాబీ సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుతో స్వర్గస్తురాలయ్యారు.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘునాథరెడ్డి,మునిరెడ్డి,షబ్బీర్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ స్వామి తదితరులు పాములూరు చేరుకొని షకినాబీకి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు అన్న ప్రకృతి ధర్మాన్ని అనుసరించి షకీనాబీ భౌతికంగా మన నుంచి దూరమైనప్పటికీ ఆవిడ జ్ఞాపకాలు, స్మృతులు నిరంతరం మన చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటాయన్నారు.షకినాబీ ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు ఆవిడ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20 వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆశాజ్యోతి అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపన అనితరసాధ్యమని కొనియాడారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి గణనీయమైన వాటా రావడానికి చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకమే కారణమని పేర్కొన్నారు. విచ్చిన్నకర శక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, వాటన్నింటినీ అధిగమించి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు మరియు అన్నదానాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# జల వనరుల శాఖ మంత్రితో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

### - సమస్యల పరిష్కారానికి వినతి



**పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఏప్రిల్ 20**

జల వనరుల శాఖ మంత్రి నిమ్మలరామనాయుని సోమవారం ఆయన కార్యాలయంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కలసి ఆయనకు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలం పరిధిలోని ఆర్ తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని పీబీసీ కాలువపై ఏర్పాటుచేసిన కల్వర్టు పనులు పూర్తయిపై 10 నెలలు అవుతున్న ఇంతవరకు గజేంద్రనాద్ రెడ్డికి 19 లక్షలు, మల్లారెడ్డికి 15 లక్షల రూపాయలు బిల్లులు ఇవ్వక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే వారికి బిల్లులు మంజూరయ్యేటట్టు చూడాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ వారి బిల్లులను త్వరితగతిన ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమము





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

కడప జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. సోమవారం పులివెందుల ఏపీ కార్లో నందు రెండో విడత ఫస్ట్ రోజు పొద్దుటూరు,కడప,బద్వేల్ డివిజన్లకు సంబంధించిన సిబ్బందికి 3 రోజులు శిక్షణలో భాగంగా డి పి ఎమ్ పాల్గొని మాట్లాడుతూ రాబోవు కరువు నివారణ కోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువు ను ఎదుర్కొందుకు ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్,మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.వ్యవసాయ విభాగం లో ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని వ్యవసాయ కళాశాల నందు ఏపీ కార్లో లో 3 రోజుల శిక్షణ తరగతులు జరుగుతుంది. ఈ శిక్షణ లో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వై పి భరత్, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మేరీ, ట్రైనర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ అధికారం అక్రమ సంపాదనకే పరిమితమైందంటున్న ప్రజలు

### - డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే నిరాధార ఆరోపణలు

### - కూటమి ప్రభుత్వ విధానాలపై వైకాపా నాయకుల మండిపాటు

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 20**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అక్రమ సంపాదనకే పరిమితమైనదని ప్రజలు చర్చించుకుంటున్నారని, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలపై వైకాపా నాయకులు మండిపడ్డారు. సోమవారం స్థానిక జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో వైకాపా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా బీటెక్ రవి రాజకీయాలు మాట్లాడటం నీచ సంస్కృతి కి నిదర్శనమని, పులివెందుల ప్రాంతానికి చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఏమి వెలగబెట్టారు అని ప్రజలు చీత్కరించుకుంటున్నారని, కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి జూదాలు, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియాలతో ఏకమై అక్రమ సంపాదనలో మునిగితేలుతున్నారంటూ పులివెందుల ప్రజలు చాలా బాగా అర్థం చేసుకున్నారని, కుట్రలకు కుతంత్రాలకు మారుపేరు చంద్రబాబు అని ఆ కుట్రల్లో భాగంగానే షర్మిలను పావుగా వాడుకుంటూ ఎప్పుడు టిడిపి కి మైలేజ్ తగ్గుతుందో అప్పుడు షర్మిలమ్మ తో జగనపై ఆరోపణలు చేయించడం పరిపాటి గా మారిందని, అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి జిల్లా ప్రజలకు బాగా తెలుసు కాబట్టే చంద్రబాబు, ఆదినారాయణ రెడ్డి, షర్మిలమ్మ , సునీత , పచ్చ మీడియా విషపు రాతలు,ఇలా అందరూ ఒక్కటై అవినాష్ రెడ్డి గారి పై లేనిపోని ఆరోపణలు,విమర్శలు, అక్రమ కేసులు , బురద చల్లే ఎన్నో కార్యక్రమాలు చేసిన జిల్లా ప్రజలు అవినాష్ రెడ్డికే మూడవ సారి ఎంపీ గా పట్టం కట్టడం జరిగిందని, రాయలసీమ ప్రాంతం లో మరీ ముఖ్యంగా మన జిల్లా పరిధిలో జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన గ్రీన్ హౌస్ ఎనర్జీ, హైడ్రో ఎనర్జీ ప్రాజెక్ట్ లను నిస్సిగ్గుగా చంద్రబాబు ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్ చోరీ



చేసుకోవడం హాస్యాస్పదమని, జగన్ మోహన్ రెడ్డి రాజధాని ప్రాంతంగా మావిగన్ ప్రాంతాన్ని ప్రతిపాదించినప్పుడు నుంచి టీడీపీ నాయకులు వెన్నులో వణుకు పుట్టిందని అందుకే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలమ్మ తో, మంత్రులతో, పచ్చ మీడియా తో ఆరోపణలు చేయించడం మొదలు పెట్టారని, రెండు ఏళ్ళు దాటిన పులివెందులకు ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వకుండా, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకొని చిత్తశుద్ధితో పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా మాజీ చైర్మెన్ రసూల్,మాజీ వైస్ చైర్మెన్ హాఫీజ్,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ లు కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు కనక, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

### - సీఐ టి.నరసింహులు





**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20**

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సీఐ నరసింహులు తన సిబ్బందితో కలిసి బిరాల మిట్ట, శ్రీరామ్ నగర్, ఎస్సీ కాలనీ పలు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి, జూదం, తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె పట్టణ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ టి.నరసింహులు సూచించారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 27వినతులు అదనపు కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 20** ఏప్రిల్ తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంది కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా మధురా నగర్, రాఘవేంద్ర నగర్ లోని వాకర్స్ వే పై జరుగుతున్న అందికారిక నిర్మాణాలను తొలగించాలని, ఆటో నగర్ లోని అంబేద్కర్ కాలనిలో నూతన కాలువ నిర్మించాలని, ఎమ్మార్ పల్లి వినాయక స్వామి గుడి వద్ద ఆక్రమణలు తొలగించలని, ఇందిరా మైదానం వద్ద ఇంకా టెంకాయల బండి తొలగించలేదని, న్యూ ఇందిరా నగర్ నందు త్రాగునీరు సరిగా రావడం లేదని, ఎల్. ఆర్. ఎస్ అప్రూవల్ చేయాలని, కోటకొమ్మల వీధిలోని అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, డిఫెన్స్ కాలనిలో హోమ్ స్టే వారు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర క్రీడలు, విద్యా మండలి సర్వసభ్య సంఘం ఉపాధ్యక్షుడుగా తేజేంద్ర




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు, విద్యా మండలి సర్వసభ్య సంఘం ఉపాధ్యక్షుడిగా వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రాచవీటి తేజేంద్ర ఎన్నికయ్యారు. సోమవారం తిరుపతిలో ఏపీ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కడప జిల్లా వేంపల్లెకు చెందిన రాచవీటి తేజేంద్రను ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో 2026– 27 సంవత్సరానికి సంబంధించి క్రీడలు మరియు విద్య అనుసంధాన వ్యూహాలపై దృష్టి సాధించింది. మండలి లక్ష్యాలలో ముందుకు నడిపించేందుకు కొత్త కార్యనిర్వాహక సభ్యుల ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాజా క్రీడా విధానం అమలుపై కూడా సర్వసభ్య సమావేశంలో చర్చ జరిగింది. అలాగే సంఘం అధ్యక్షులుగా మురళి, కార్యదర్శి మనోహర్ రెడ్డి, అన్ని జిల్లాల నుండి సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు.

### - ఎస్సై తాహిర్ హుస్సేన్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20

మండలంలోని పాములూరు గ్రామంలో ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు, సైబర్ నేరాలపై మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.గ్రామస్తులు మహిళలు, పెద్దలు, యువకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు సాంకేతికతను సురక్షితంగా ఉపయోగించడం అవసరమన్నారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, వంటి మధ్య మాల ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లో విషయమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు వీడియోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసే ముఠాలపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలు వేధింపులు అసభ్యకర పోస్టులు పెట్టడం ద్వారా చట్ట వ్యతిరేక నేరమని, దీనికి కఠిన శిక్ష పడుతుందని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలపచ్చుఅన్నారు..వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియాలో పంపవద్దని గుర్తు తెలియని వ్యక్తులు కు వీడియో కాల్స్ స్పందించద్దని ఎస్ఐ తాహిర్ హుస్సేన్ సూచించారు.

# వేంపల్లెలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 20 స్థానిక వేంపల్లె లో పులివెందుల రోడ్డులోని దేశం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి భారీ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా దేశం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మన రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది నవ్యాంధ్ర ప్రదేశ్ కావాలంటే చంద్రబాబు తోనే సాధ్యం అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.. కార్యక్రమంలో మల్లంగి భాస్కర్,రెడ్డి ఏమి రెడ్డి కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి,గురువిరెడ్డి రామగంగి రెడ్డి, గంగాధర్ రెడ్డి, పాములూరు రామలింగ రెడ్డి,ఐచర్ రమణ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### సామాజిక సంస్కర్త, సమానత్వ దూత బసవేశ్వరుడు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 20 ఏప్రిల్

తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో సామాజిక సంస్కర్త బసవేశ్వరుడు గారి జయంతి సందర్భంగా ఆయన చేసిన విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడు గారి చిత్రపటానికి ఐ సి డి పి డి, డి ఎం హెచ్ ఓ, డి ఐ పి ఆర్ ఓ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బసవేశ్వరుడు గారు కులమత భేదాలను వ్యతిరేకిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. “కాయకమే కైలాసం ” అనే సిద్ధాంతంతో ప్రతి వ్యక్తి తన కృషితోనే ఎదగాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాసంగికమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, నైతిక విలువల ఆధారంగా సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బసవేశ్వరుడు గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినాన్ని ఘనంగా నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి నగరంలో ఘనంగా వేడుకలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 ఏప్రిల్

తిరుపతి నగరంలో పలుచోట్లఈ సందర్భంగా అలిపిరి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి ప్రార్థనలు చేశారు. అనంతరం టౌన్ క్లబ్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి సుగుణమ్మ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బట్టే వెంకట కీర్తి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పార్లిమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ మహిళలకు చీరల పంపిణీ చేపట్టారులి.అన్నా కాంటీన్‌లో భోజన వడ్డన కార్యక్రమం నిర్వహించి, అక్కడి పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరియు అలిపిరి వద్ధ ఉన్న శ్రవణం స్కూల్ నందు చెవిటి మరియు మూగ పిల్లలకు తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మన్నూరు సుగుణమ్మ మరియు తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళ యువ నాయకులు బట్టే వెంకట కీర్తి ఆద్వర్యం లో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో బంగారు అభరణాల కోసం ఒంటరిగా వున్న వృద్ధురాలి దారుణ హత్య.

- 24 గంటల లోనే కేసు ను ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు.
- ముద్దాయిలను అరెస్ట్ చేయడం తో పాటు, చోరీ కాబడిన బంగారు కమ్మలు రికవరీ.
- సంఘటనను తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ శ్రీ యల్. సుబ్బారాయుడు క్రైమ్ అడిషనల్ యస్పీ శ్రీ ఏ. శ్రీనివాసులు ఆధ్వర్యం
- దర్యాప్తు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ.



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 20 ఏప్రిల్

తిరుపతిలో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆవిలాల పంచాయతీ లోని అంబేద్కర్ కాలనీ లో నివసిస్తున్న 78 ఏళ్ల వృద్ధురాలు చీ. పాపమ్మ గారిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి, ఆమె చెవిలో ధరించి వున్న బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు సమాచారం రావడంతో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. సమాచారం అందుకున్న జిల్లా యస్పీ శ్రీ ఎల్ సుబ్బారాయుడు సంఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, తిరుపతి జిల్లా క్రైమ్ అడిషనల్ యస్పీ శ్రీ ఏ. శ్రీనివాసులు ఆధ్వర్యం లో, చంద్రగిరి డియస్పీ శ్రీ బి. ప్రసాద్ , తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ మద్దయ్యాచారి తో పాటు యస్. ఐ లు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ విభాగం, టెక్నకల్ టీంల సమన్వయం తో అన్నీ కోణాలలో దర్యాప్తు చేయడం జరిగింది. - దర్యాప్తు లో భాగంగా ఈరోజు రాబడిన సమాచారం మేరకు, సంఘటన జరిగిన ప్రదేశం లో నివాసం ఉంటున్న భార్యాభర్తలు +. శ్రీనివాసులు మరియు +. శోభలను అదుపులోకి తీసుకొని విచారించగా, వారికి ఉన్న ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడటం కోసం, ఒంటరిగా వున్న పాపమ్మ ని చంపి ఆమె వద్ద వున్న బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లాలని ప్లాన్ వేసుకొని, 18.04.2026 వ తేదీ అర్ధరాత్రి పాపమ్మను తువ్వాలుతో గొంతు బిగించి హత్య చేసి, ఆమె చెవులకు ఉన్న బంగారు కమ్మలను అపహరించినట్లు నిర్ధారించబడింది.అనంతరం ఆ కమ్మలను పచ్చికాపల్లం గ్రామంలోని పాన్ బ్రోకర్ జీ. భూపేంద్ర పటేల్ వద్ద కుదువ పెట్టినట్లు వెల్లడైంది.. ప్రధాన నిందితుడు శ్రీనివాసులు మద్యపానానికి బానిసై ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. దొంగ సొత్తు అని తెలిసినా స్వీకరించినందుకు భూపేంద్ర పటేల్ వద్ద తాకట్టు పెట్టిన బంగారు కమ్మలను స్వాధీనం చేసుకొని, ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది, నిందితులను కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు పత్రికా ముఖంగా వివరాలను వెల్లడించారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ఒంటరిగా ఉన్న మహిళలు అన్నీ విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు ఙఝశ్రీ-100 లేదా 112 కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కేసును 24 గంటలలోపే ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన తిరుపతి జిల్లా క్రైమ్ అడిషనల్ యస్పీ శ్రీ ఏ. శ్రీనివాసులు. అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ శ్రీ రవి మనోహర చారి , చంద్రగిరి డియస్పీ శ్రీ బి. ప్రసాద్, తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ మద్దయ్యాచారి, ూ× లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకించి అభినందించడం జరిగింది.

# హిమయత్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించిన టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

తిరుమల కదిలించే వార్త 20 ఏప్రిల్

టిటిడి ఆధ్వర్యంలోహైదరాబాద్‌లోని హిమయత్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర సోమవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఈవోకు స్థానిక ఎల్.ఏ.సీ. అధ్యక్షులు శ్రీ జి. శంకర్ గౌడ్, అధికారులు సాదర స్వాగతం పలికారు.ఈవో స్వామివారిని దర్శనం అనంతరం వేద పండితుల వేదాశీర్వచనాలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయంలోని టిటిడి సమాచార కేంద్రం, కల్యాణ మండపం, ఎస్వీబీసీ కార్యాలయం, గెస్ట్ హౌస్‌తో పాటు ఆలయ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హిమయత్ నగర్, జూబ్లీ హిల్స్ ఆలయాలకు రోజువారీ, వారాంతాల్లో విచ్చేసే భక్తుల సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.భక్తులకు అందిస్తున్న స్వామివారి సేవలు, వాటి ధరలు, కల్యాణ మండపాల నిర్వహణ విధానం, అలాగే స్వామివారి సేవలను ఆన్‌లైన్ ద్వారా మరింత సులభంగా అందించే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 78 టిటిడి కల్యాణ మండపాలు ఉండగా, అందులో 41 లీజ్ పద్ధతిలో, 37 టిటిడి ఆధ్వర్యంలో నిర్వహణలో ఉన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు త్రాగునీటి సదుపాయం, సౌకర్యవంతమైన క్యూ లైన్లు, అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం శ్రీవారి సేవలో పాల్గొంటున్న సేవకులతో ఈవో మాట్లాడి, రోజువారీ సేవకుల సంఖ్య, వారి సేవా విధానం వంటి అంశాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈవో యు. రమేశ్, ఏఈ శ్రీ సెల్మా, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మణికంఠ, లక్ష్మీపతి, శ్రీవారి సేవకులు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం, ఘనంగా సీఎం కి పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 ఏప్రిల్ తిరుపతి లో టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు . జన్మదినాన్ని పురస్కరించుకొని తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రవి నాయుడు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు , పార్టీ శ్రేణులు పాల్గొని ముఖ్యమంత్రివర్యులకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ . నరసింహ యాదవ్ ఊక విజయ్ కుమార్ .మబ్బు దేవనారాయణ. జేబీ శ్రీనివాసులు. రెడ్డి శ్రీధర్ వర్మ .సురేంద్ర నాయుడు. మహేష్ యాదవ్ .భాస్కర్ యాదవ్.తులసి రామ్. బ్యాంక్ శాంతమ్మ. కుమారి. టిడిపి సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు రాత్రి కేక్ ని కట్ చేసారు

చిత్తూరు కదిలించే వార్త 20 ఏప్రిల్

చిత్తూరులో నిత్య కృషీవలుడు, నవ్యాంధ్ర సాధనలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కేక్ కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు. దూరదృష్టి, ప్రజల సంక్షేమం కోసం ఆయన పడే తపన అభినందనీయమని, ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు . ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టిటిడి నాయకులు రాజశేఖర్ నాయుడు . సోమశేఖర్ నాయుడు. వాసు నాయుడు . గందమనేని నరేష్ బిజేపి చిన్నగొట్టిగల్లు మండలాధ్యక్షులు దండు కిషోర్ కుమార్ సింగిల్ విండో చైర్మన్ మత్తుం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జననేతకు చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు



తిరుపతి కదిలించే వార్త 20 ఏప్రిల్

తిరుపతిలో గంగమ్మ గుడి దేవాలయం రాయలసీమ రంగస్థలి మరియు చిగోర ఆధ్యాత్మిక కేంద్రం సంయుక్తంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జన రంజక పాలన అందిస్తూ అటు రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయనకు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి పరసారత్నం, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కే ఎన్ రాజా, చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు, తెలుగుదేశం టి ఎన్ టి యు సి తిరుపతి అధ్యక్షులు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ కృష్ణయ్య, రంగస్థలం ప్రతినిధులు గుండాల గోపినాథ్, పోలే జనార్దన్ రెడ్డి, ఎస్ మస్తాన్, లోక ప్రభాకర్ నాయుడు, శ్రీకాంత్, ప్రసాద్, చంగల్ రాయలు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు శ్రీవారి దివ్య ఆశీస్సులు టిటిడి నుంచి తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం సమర్పణ



తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 ఏప్రిల్

టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరిరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో టిటిడి తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో టిటిడి అర్చకులు వేదమంత్రాల నడుమ ఘనంగా వేదాశీర్వచనం నిర్వహించారు. టిటిడి అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ, ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి పార్లమెంట్ సీఎం పుట్టినరోజు అన్నదాన కార్యక్రమం జేబీ శ్రీనివాస్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 ఏప్రిల్

తిరుపతి నియోజకవర్గంలో గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని రుయా హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమంగా నిర్వహించిన ఈ అన్నదానంలో రోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు భోజనం వడ్డించి, ముఖ్యమంత్రిగారి సేవాభావాన్ని స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీనియర్ నాయకుడు జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రొయ హాస్పిటల్ రవి నాయుడు. మహేష్ యాదవ్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రజలకు ఆదర్శమని, వారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేశారు.

# సిట్ తో విచారణ చేపట్టాలి...

- సీఎంను కలిసి ప్రత్యేక విచారణ కొరత...
- దస్తగిరి హత్య కేసులో దోషులకు శిక్ష పడాలి...
- టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి

కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త



ఆలంఖాన్ పల్లెకు చెందిన దస్తగిరి హత్య కేసు విచారణ సిట్ తో చేపట్టాలని, సీఎం చంద్రబాబును కలసి ప్రత్యేక విచారణ కొరతానని టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు హత్యలు చేస్తూ ఉన్నారని విమర్శించారు. దస్తగిరిని కత్తులతో పొడిచి హత్య చేశారని తెలిపారు. ఈ కేసులో పోలీసులు 11 మందిని రిమాండ్ కు పంపారని చెప్పారు. మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పాత్ర కూడా ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుందని పేర్కొన్నారు. పోలీసులు విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తిని సంధ్యా సర్కిల్లో హత్య చేశారని గుర్తు చేశారు. జిల్లా పర్యటనకు వచ్చే జగన్ వీటి పై సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. వివేక హత్య కేసును చంద్రబాబుపై వేసే ప్రయత్నం చేశారని తెలిపారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆ పార్టీ నాయకుల హత్యాకాండ మారడం లేదని చెప్పారు. దోషులను శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కల్లూరు పల్లి తండా గిరిజనులకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలి...

**- ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామావత్ జగన్ రాథోడ్ , గ్రామ ప్రజల డిమాండ్...**



కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త వైయస్సార్ కడప జిల్లా, చక్రాయపేట మండలం, కల్లూరు పల్లి పంచాయతీ లోని గిరిజన జనాభాతో ప్రత్యేక గ్రామ పంచాయతి ని ఏర్పాటు చేయాలని రమావత్ జగన్ గ్రామ ప్రజలు కోరారు. సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయం ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటపతి నీ కలిసి వినతిపత్రం పత్రం ఇచ్చారు. ఈ గ్రామంలోని గిరిజనులు ఆర్థిక, సాజికంగా అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక గ్రామ పంచాయితీ అయితేనే అభివృద్ధి కి ఆస్కారం ఉంటుంది. కల్లూరు పల్లి తండా గ్రామంలోని గిరిజనుల విన్నపన్ని స్వీకరించి, మాకు ప్రత్యేక గ్రామ పంచాయితీ చేసేందుకు ప్రక్రియ మొదలు పెట్టాలని గౌరవనీయులైన జిల్లా మేజిస్ట్రేట్ ఉ కలెక్టర్ గారికి మా విన్నపన్ని పంపాలని కోరుతున్నాం, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా మా వినతిని పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో బుక్కే రమేష్ నాయక్, బుక్కే రాజు నాయక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప సాయిపేటలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..



కడప ఏప్రిల్ 20 కదిలించే వార్తముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కడప నగరంలోని సాయిపేట మఠం స్కూల్లో పాలంపల్లి రాజు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్న వితరణ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి , టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని, ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు సేవ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ (చిరంజీవ) రాజా, యువరాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడి కుమారుడికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని, ఎస్సార్సీ చైర్మన్ రాజగోపాల్



కళ్యాణదుర్గం కదిలించే వార్త ఏప్రిల్ 20

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజినేయులు కుమారుడు కర్లకుంట కరుణాకర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ గారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## కమల్ అమృత్ వాణి-111 శ్లోకం.



ఆత్మనియమసంపన్నో నరో లోకే విరాజతే ।అనియంత్రితచిత్తస్య జీవితం నిశ్చలమేవ హి ॥తాత్పర్యం. ఆత్మ నియంత్రణ గొప్ప గుణం.నియమంతో జీవించినవాడు ఎదుగుతాడు. అనియంత్రిత మనసు తప్పులకు దారి తీస్తుంది.క్రమశిక్షణ జీవనాన్ని గాడిలో ఉంచుతుంది. నియమం విజయానికి పునాది.ఆత్మనియంత్రణ శక్తిని పెంచుతుంది.అది మనిషిని గొప్పవాడిని చేస్తుంది.నియమమే గౌరవానికి మార్గం.

**-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

## ఆంధ్రప్రదేశ్ ప్రగతి చంద్రబాబుతోనే సాధ్యం

**- ఖురేషి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా**




కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త రాష్ట్ర ఖురేషి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు,ఖురేషి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా బుచర్ ముఖ్యమంత్రి చంద్రబాబు 76 వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి చంద్రబాబు తోనే సాధ్యమని, గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని,అన్నింటినీ గాడిలో పెట్టి సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చంద్ర బాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని కోరారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖురేషి సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు హైదర్ అలీ,తెలుగుదేశం నాయకులు శౌకత్ అలీ,సాయిల్,ఇక్బాల్,అష్రఫ్,సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన అంబేద్కర్ భవనాలను తక్షణమే తిరిగి ప్రారంభించాలి.

**- ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యన్.ఓబయ్య**



కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త

అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ (ఏఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని కడప కలెక్టర్ ఆఫీస్ లోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అధికారికి అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యన్. ఓబయ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓబయ్య మాట్లాడుతూజిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజల సేవల కోసం, ముఖ్యంగా విద్యార్థులు, యువత, సామాజిక కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయబడిన అంబేద్కర్ భవనాలు ప్రస్తుతం మూతపడిన స్థితిలో ఉన్నాయి. ముఖ్యంగా కడప నగరంలోని వై జంక్షన్ సమీపాన ఉన్న అంబేద్కర్ భవనం శిథిలావస్థలో వున్నది. అలాగే రిమ్స్ సమీపాన ఉన్న అంబేద్కర్ భవనం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా కూడా ఉపయోగకరంగా లేకపోవడం చాలా బాధాకరం. వెంటనే అంబేద్కర్ భవనాలను ప్రజలకు అందుబాటులోకి ఉండేలా తమరు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కారణంగా సామాజిక, విద్యా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింపజేయడానికి, విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అందువల్ల మూతపడిన అంబేద్కర్ భవనాలను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి తక్షణమే తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ జిల్లా నాయకులు చిన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## తనపై కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి....

**- ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి**



కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త

గిరిజనులైన తనపై కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీసులు తక్షణ చర్యలు చేపట్టాలని ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి కోరారు. సోమవారం ఆమె ఎస్పీ కార్యాలయం స్పందన లో జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి నెల 14వ తేది ఎస్టి కులానికి చెందిన తమ వారిపై అగ్రవర్ణాల వారు దాడి చేశారని, ఈ విషయంగా బాధితులైన వారు తన దగ్గరకు వచ్చి న్యాయం చేయాలని కోరారు. వారి విషయంపై పోలీసు స్టేషన్ కి వెళ్లి న్యాయం చేయమని అధికారులు కోరానన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే అనుచరులు శంకర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి శివ నారాయణ రెడ్డి లు తమ పట్ల కక్ష కట్టి తను మహిళని చూడకుండా అవమానంగా మాట్లాడి ఇబ్బంది పెడుతున్నారన్నది. ఇదివరకే స్పందన లో ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వారి వల్ల తమకు ప్రాణహాని ఉందని తెలిపారు. కావున తమపై కక్ష కట్టి ఇబ్బందులు గుర్తించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ముస్లింల పై గౌరవం లేని చంద్రబాబు ప్రభుత్వం

**- వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ విభాగం అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా (చాక్లెట్)**




కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ లో హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనారిటీ లు ఇప్పటికే రెండు మార్లు యాత్రికులు బయలుదేరి వెళ్లారని ఎంతో పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్ళేటప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి యాత్రకు వెళ్లే యాత్రికులకు జెండా ఊపి సాగనంపేవారని వైఎస్ఆర్సిపి. రాష్ట్ర మైనారిటీ విభాగం అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా చాక్లెట్ అన్నారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలకు అండగా నిలిచిన మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల మైనారిటీలను ఆదుకోవడమే కాకుండా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే మైనారిటీ సోదరులకు వారికి అన్ని వస్తువులు కల్పించినప్పటికీ వారు వెళ్లేటప్పుడు పచ్చ జెండా ఊపి సాగనంపేవారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఇప్పటికీ రెండు మార్లు ముస్లిం మైనార్టీలు హజ్ యాత్రకు వెళ్లినప్పటికీ వారిని పలకరించిన పాపాన పోలేదని ముస్లిం మైనార్టీల పైన ఏమాత్రం ప్రేమ ఉన్నదో తెలుగుదేశం పార్టీలో ఉన్న ముస్లిం మైనారిటీలు గమనించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో నగర మైనార్టీ ప్రెసిడెంట్ షఫీ, టౌన్ ఇట్ వింగ్ ప్రెసిడెంట్ ఫయాజ్, రాష్ట్ర కార్యదర్శి సుభాన్, వాలంటీర్ వింగ్ ప్రెసిడెంట్ సమీర్, రౌఫ్ హాజరయ్యారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ఆయన లక్ష్యం

**- అయన పుట్టుక ఏపీకి వరం**

**- చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆప్కాఫ్ చైర్మెన్ యాటగిరి రాంప్రసాద్**



కడప ఏప్రిల్ 20 కదిలించే వార్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరం లాంటిదనిప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహోన్నతుడు చంద్రబాబు అని ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటిస్ ఫెడరేషన్ ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్ కొనియాడారు. చంద్రబాబు జన్మదినం సందర్బంగా సోమవారం యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో కడప లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఉదయం 7 గంటలకు సాయిబాబా గుడిలో చంద్రబాబు పేరు మీద ప్రత్యేక పూజలు9 గంటలకు 4వ డివిజన్ స్థానికుల సమక్షంలో భారీ కేక్ కటింగ్ తో పాటుమధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యాటగిరి మాట్లాడుతూ విజనరి నాయకుడు పాలకుడైతే రాష్ట్రం ఎంత సుభిక్షంగా ఉంటుందో కూటమి పాలన స్పష్టం చేస్తున్నదని.అటువంటి మహా నాయకుడు 100 ఏళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేష్, చుక్కా వెంకట రమణ, పసుపులేటి వినోద్, సుబ్బారాయుడు, క్రిష్ణ , రమణ, మాబు, శివ, రాము, కొండయ్యా, నరసింహులు, మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు బర్త్ డే స్పెషల్.. అనంత అభివృద్ధిలో ఓ రికార్డ్

**- 76వ జన్మదినం సందర్భంగా రూ.76కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి వినూత్న ఆలోచన.. చరిత్రలోనే నిలిచేలా సీఎం బర్త్ డే**

**- శారదానగర్, టిడ్కో హౌసెస్, నారాయణపురం పంచాయతీల్లో ప్రారంభోత్సవాలు**

**- అభివృద్ధికి రోల్ మోడల్ చంద్రబాబే.. ఆయనే మాకు ఆదర్శమన్న దగ్గుపాటి**





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 :ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయని విధంగా.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు 76వ పుట్టిన రోజు ఎప్పటికీ గుర్తుండిపోయేలా.. నియోజకవర్గంలో రూ.76 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ రోడ్డులోని శారద నగర్ కళారామం పార్క్ వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులు, స్థానిక ప్రజల మధ్య జరుపుకున్నారు. ఆ తర్వాత శారదానగర్ లోని కళారామం పార్క్ వద్ద రూ.10.13 కోట్ల పనులకు 6 పైలాన్లను ఆవిష్కరించారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకం కింద రూ.13.73 కోట్లతో పనులకు భూమి పూజ చేశారు. రూ.3.1 కోట్ల నిధులతో నిర్మించిన టిడ్కో సబ్ స్టేషన్ ను, రూ.20లక్షల నిధులతో నిర్మించిన ఐ-3 కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు. రూ.20.20 కోట్ల నిధులతో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 1786 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సోలార్ యూనిట్ల పంపిణీ చేశారు. ఆ తర్వాత సాయంత్రం నారాయణపురం ఇందిరమ్మ కాలనీకి రూ.70 లక్షలతో 3ఫేస్ సప్లై పనులు ప్రారంభించారు. రూ.4.79 కోట్ల పీఎం.జే.ఎస్.వై నిధులతో నిర్మించిన నారాయణపురం బ్రిడ్జ్ ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తల, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే చంద్రబాబు అని అందుకే ఆయన స్ఫూర్తితోనే ఈ రోజు 76 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. 4సార్లు ముఖ్యమంత్రిగా.. 2సార్లు ప్రతిపక్ష నేతగా సేవలందించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు విభజిత రాష్ట్రంలో ఎప్పటికీ ఆయన ముద్ర ఉంటుందన్నారు. ఆ రోజు హైదరాబాద్ లో హైటెక్ సిటీ కడుతుంటే.. కంప్యూటర్లు, సెల్ ఫోన్లు అన్న పెడుతాయా అని ఎగతాళి చేశారన్నారు. కానీ ఈ రోజు అవే కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు తెచ్చిపెట్టాయన్నారు. ఆయన నిర్మించిన హైటెక్ సిటీ ద్వారా హైదరాబాద్ కు ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని విభజించిన తర్వాత కట్టుబట్టలతో ఏపీకి వచ్చి.. బస్సులో నుంచే పాలన సాగించారన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ను తలదన్నె విధంగా అమరావతి నిర్మాణం చేపడితే.. ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడి నాశనం చేశారన్నారు. ప్రజల సహకారంతో ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చి ఎవరూ కదిలించలేని విధంగా మార్చారన్నారు. ఇప్పటికే 24లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చారని.. 20లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఏపీని దేశంలోనే నెంబర్-1గా నిలుపుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# చంద్రన్న స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి

- 22నెలల కాలంలో రూ.120కోట్లతో రోడ్లు వేశాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో పూజలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు
- ఐకేపీ మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ.. జనగణన ధృవీకరించుకున్న ఎమ్మెల్యే





**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకోవైపు సేవా కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్ని నిర్వహించారు. రామగిరి మండలం పోలేపల్లి పంచాయతీ అక్కంపల్లి గ్రామంలో జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రసిద్ధి చెందిన చెన్నరాయునిస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు పేరు మీదుగా గోత్ర నామాలతో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత అక్కంపల్లి సమీపం నుంచి చెన్నరాయుని స్వామి దేవస్థానం వరకు 1కోటి రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 16వందల మీటర్ల సిసి రోడ్డును స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ రోడ్డుపై అందగా ముగ్గులు వేశారు. పెద్ద ఎత్తున వేడుకల్ని నిర్వహించిన గ్రామస్థుల్ని ఎమ్మెల్యే అభినందించారు. చెన్నరాయునిస్వామి దేవస్థానం అభివృద్ధి కి 2లక్షల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఆలయానికి రోడ్డు వేయాలన్న సంకల్పం స్వామి వారు రాత్రికి రాత్రే కల్పించారన్నారు. తమకు భగవంతుడు ఈ అవకాశాన్ని ఇవ్వడం అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజున ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతోనే రాప్తాడు నియోజకవర్గంలో ఈ22నెలల కాలంలో రూ.120 కోట్లతో బిటి, సీసీ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. ఇందులో రామగిరి మండలంలో



20కోట్ల నిధులతో రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇంకా గ్రామస్థులు కొన్ని పనులు అడిగారని.. వాటిని కూడా త్వరలోనే చేపడుతామన్నారు...

### ఐకేపీ యానిమేటర్లకు సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే సునీత

రామగిరి మండలంలోని ఐకేపీ యానిమేటర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సెల్ ఫోన్లు అందజేశారు. ముందుగా రామగిరి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి 76వ జన్మదినం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలంతా హ్యాపీ బర్త్ డే సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రామగిరి మండలంలో ఉన్న 32 మంది ఐకెపి యానిమేటర్లకు సెల్ ఫోన్లను అందజేశారు. ప్రభుత్వం 15వేల విలువైన సెల్ ఫోన్లను అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సంఘాల పని తీరు పర్యవేక్షించడం, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇప్పించడం, ప్రభుత్వ రాయితీలు, వడ్డీ లేని రుణాలు, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, మనడబ్బులు - మన లెక్కలు అనే యాప్‌కు సంబంధించిన సేవలను నిర్వహిస్తున్న యానిమేటర్లకు ఈ సెల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయన్నారు. విధినిర్వహణలో భాగంగా కొన్ని యాప్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుందని.. ఈ పనుల కోసం సెల్ ఫోన్లు వినియోగించుకోవాలన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని సూచించారు.

### జనగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలో అధికారులతో కలిసి జనగణన వివరాలను ఆమె ధ్రువీకరించుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే స్వీయ జనగణన ప్రారంభమైందని.. ఈనెల 30 వరకు ఆన్ లైన్ లో చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత ప్రతి ఇంటి వద్దకు సిబ్బంది వచ్చి జనగణన చేస్తారన్నారు. వీరికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరాలంటే ఖచ్చితమైన జనగణన గణాంకాలు అవసరమని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# ఆకలి విలువ తెలిసిన వారెవరూ అన్న క్యాంటీన్లను మూసివేయరు

- సీఎం చంద్రబాబు అన్నం పెట్టే వ్యక్తి.. కంచం లాగే వ్యక్తి కాదు
- అన్న క్యాంటీన్ పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎంపీ అంబికాతో కలసి క్యాంటీన్ పరిశీలన, భోజనం రుచి చూసిన ఎమ్మెల్యే
- క్యాంటీన్ లో శుచి శుభ్రత కచ్చితంగా ఉండాలన్న ఎమ్మెల్యే





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 :** ఆకలి విలువ తెలిసిన వారు ఎవరూ అన్న క్యాంటీన్లను మూసివేయరని..కానీ జగన్ రెడ్డి అలాంటి పని చేశారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించిన నేపథ్యంలో అనంతపురంలో క్యాంటీన్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. ఎంపీ అంబికాతో కలిసి ఆయన నగరంలోని రైల్వే స్టేషన్ కు సమీపంలోని క్యాంటీన్ కు వెళ్లారు. అక్కడ కూలీలు, ఆటో కార్మికులు, విద్యార్థులు, సామాన్య



ప్రజలకు భోజనం వడ్డించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. భోజనం రుచి చూడటంతో పాటు క్యాంటీన్ లో పరిశుభ్రతను కూడా పరిశీలించారు. భోజనం చేసిన వారిని అడిగి రుచి ఇతర వివరాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆకలి సమయంలో వచ్చి ఇక్కడ భోజనం చేస్తున్న వారు ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒక దేవుడిలా చూస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లతో తమకు 3పూటల ఆహారం దొరుకుతోందన్న కార్మికులు చెబుతున్నారన్నారు. గతంలో బయట చాలా ఖర్చులు భరించాల్సి వచ్చేదని.. చంద్రబాబు దేవుడిలా మాకు భోజనం అందేలా చేశారన్న ప్రజలే చెబుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇలాంటి ప్రజల అండదండలు ఎప్పటికీ ఉంటాయన్నారు. పేదల ఆకలి తీర్చే.. క్యాంటీన్లను జగన్ రెడ్డి ఎలా మూసివేయించాడో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అవసరమైతే పేరు మార్చుకొని ఉండచ్చు కానీ.. ఇలా ఇబ్బంది పెట్టడం సరైంది కాదని.. అందుకే ప్రజలు ఆయన్ని 11సీట్లకు పరిమితం చేశారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి ఎంతో గొప్ప హృదయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లకు రూ.76లక్షలు విరాళం అందించారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం చంద్రబాబు దంపతులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు..

# క్లేమోర్ మైన్ల దాడిని తట్టుకున్న ఉక్కు మనిషి చంద్రబాబు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు
- ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, పొలిటిబ్యూరో సభ్యుడు షరీఫ్, పూలనాగరాజు
- కేక్ కట్ చేసిన సంబరాలు.. భారీగా పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్న దగ్గుపాటి ప్రసాద్, పూలనాగరాజు



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 :** క్లేమోర్ మైన్ల దాడిని తట్టుకున్న ఉక్కు మనిషి ముఖ్యమంత్రి చంద్రబాబు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, పొలిటిబ్యూరో సభ్యుడు షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు హాజరయ్యారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో..వేలాదిగా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై చంద్రబాబు అన్న నినాదాలతో హోరెత్తించారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సీఎం



చంద్రబాబు 45ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు చూశారని.. అలిపిరిలో శ్రీ వెంకటేశ్వరస్వామి కృపతో నకల్స్ దాడులను సైతం తట్టుకున్నారన్నారు. 76ఏళ్ల వయసులో 25ఏళ్ల యువకుడిలా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని.. ప్రజల కోసం, రాష్ట్రం కోసం రోజు 18-20గంటలు పని చేస్తున్నారన్నారు. ఆయన వేగాన్ని తమ లాంటి యువకులు కూడా అందుకోలేరన్నారు. సూపర్ సిక్స్ తో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్రానికి ఇప్పటికే 24లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకుని రావడమే కాకుండా.. 20లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రాష్ట్రానికే కాకుండా..ప్రతి కుటుంబానికి పెద్ద దిక్కులాంటి వారని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్ని అర్బన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.. ఉదయం నుంచి పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. చంద్రబాబు స్ఫూర్తితోనే తామంతా పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు బుగ్గయ్య చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15 గ్రామాలు 40ఏళ్ల సమస్యకు సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పరిష్కారం చూపించామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 :
15 గ్రామాలు 40ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా పరిష్కారం చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం నుంచి నాగిరెడ్డిపల్లికి వెళ్లే మార్గంలో నిర్మించిన బ్రిడ్జిని ఆయన ఇవాళ ఎంపీ అంబిక లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. మొత్తం 4కోట్ల 79 లక్షల రూపాయలతో నిర్మించిన ఈ బ్రిడ్జి పనులు ఇటీవల పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నారాయణపురం నుంచి నాగిరెడ్డిపల్లికి వెళ్లే మార్గంలో బ్రిడ్జ్ సరిగా లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. దాదాపు పది నుంచి పదిహేను కిలోమీటర్ల వరకు చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. దీనివల్ల సుమారు 15 గ్రామాలకు ఉపయోగం చేకూరనుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు బ్రిడ్జి ప్రారంభం పై హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం వలనే పూర్తయిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు

## లింగ నిర్ధారణ పై అవగాహన చేస్తున్న ఆర్ డి ఓ కేశవ నాయుడు..




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 : అనంతపురం, స్థానిక నగరంలో ఆర్.డి.ఓ కేశవ నాయుడు ఆధ్వర్యంలో.లింగ నిర్ధారణ చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు హెచ్చరించారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి కమిటీ డివిజన్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు అవసరమైన మేరకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలలోని కిశోర యువతులకు అవగాహన కల్పించాలని ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలో ఈ అంశంపై మార్పు తీసుకురావడానికి గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం బహుళ సభ్యుల కమిటీ కృషి చేయాలన్నారు.ముఖ్యంగా భవిష్యత్ తరాల్లో లింగ వివక్ష లేని తల్లులు తయారు చేసేందుకు ఇప్పటినుండే అవగాహన కార్యక్రమాలుచేపట్టాలన్నారు. లింగ నిర్ధారణ జరుగుతున్న ఏ చిన్న సమాచారం అందిన కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించారు. అనంతపురం నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో స్కానింగ్ మిషనరీ ఏర్పాటుకు మరో రెండు యూనిట్ల రెన్యువల్ కు అనుమతిని మంజూరు చేస్తూ కమిటీ బృందం ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి ప్రోగ్రాం ఆఫీసర్ ఈ .నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ దుర్గేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్, రెడ్స్ డైరెక్టర్ భానుజా , పెథాలజిస్ట్ డా. భవాని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు న్యాయ సలహాదారులు సంధ్యారాణి ఆషారాణి, డెమో సిబ్బంది వేణు, కిరణ్, శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు...

- జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనల మేరకు నిర్వహణ



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 20 : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని జనసేన నగర్ కార్యదర్శి కె.విశ్వనాథ్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక చాముండేశ్వరి దేవాలయంలో అమ్మవారికి జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనల మేరకు నిర్వహించారు. కొణిదెల పవన్ కళ్యాణ్ పేరిట అర్చన చేయించడంతోపాటు, త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో మరింత విస్తృత స్థాయిలో సేవలు అందించాలని చాముండేశ్వరిని విశ్వనాథ్ ప్రార్థించారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని.. సనాతన ధర్మ పరిరక్షణ కోసం తమ నాయకుడు పవన్ కళ్యాణ్ బాటలో జనసైనికులు అందరం పయనిస్తామని విశ్వనాథ్ అన్నారు.

## - గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి సత్యకుమార్

- మంత్రి సత్యకుమార్ చొరవతో వీర నారాయణ స్వామి ఆలయానికి ?40 లక్షల కమ్యూనిటీ హాల్...
- ప్రజల విజ్ఞప్తికి స్పందనగా ?40 లక్షల నిధులు సాధించిన మంత్రి
- మంత్రి సత్యకుమార్ చొరవతో బి.కొట్టాల గ్రామానికి కమ్యూనిటీ హాల్‌కు నిధుల మంజూరు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో బి.కొట్టాల గ్రామానికి కమ్యూనిటీ హాల్‌కు నిధుల మంజూరు దిశగా కీలక అడుగు
- మాట నిలబెట్టిన మంత్రి... కమ్యూనిటీ హాల్‌కు ఎంపీ నిధులు సాధించిన సత్యకుమార్ యాదవ్



ముదిగుబ్బ, కదిలించే వార్త, ఏప్రిల్ 20:- ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎప్పటికప్పుడు కట్టుబడి పనిచేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో మరో అభివృద్ధి కార్యక్రమం ముందుకు సాగుతోందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ముదిగుబ్బ మండలం, బి.కొట్టాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ వీర నారాయణ స్వామి దేవాలయం పరిసరాల్లో మౌలిక సదుపాయాల కొరతను గుర్తించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు, గ్రామ ప్రజలు, భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి వెంటనే స్పందించినట్లు పేర్కొంది. ముఖ్యంగా సామాజిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించినట్లు వివరించింది. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు స్థలం లభించడంతో పాటు, దేవాలయ అభివృద్ధికి కూడా ఇది ఆదాయం వచ్చే మార్గంగా ఉపయోగపడనుందని మంత్రి కార్యాలయం వివరించింది. ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వాన్ని స్థానిక ప్రజలు హర్షిస్తున్నారని, గ్రామీణాభివృద్ధి పట్ల మంత్రి అంకితభావం మరొకసారి ప్రతిఫలించిందని మంత్రి కార్యాలయం పేర్కొంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710